# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం | 11 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 6




## పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు
# తలెత్తకుండా చూడాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

**ట్రాఫిక్ సిబ్బందికి ఎండ తీవ్రతకు కంటి అద్దాలు అందజేసిన జిల్లా ఎస్పీ**

**పట్టణంలోని ట్రాఫిక్ సమస్యపై సమీక్ష సమావేశం**

**విధులు నిర్వర్తించే క్రమంలో బాడీ ఆన్ కెమెరాలను ధరించాలి**

**డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, వా హనదారులు నిబంధనలకు అతిక్రమించిన కేసులు నమోదు చేయాలి**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమ స్యలు తలెత్తకుండా తగు జా గ్రత్తలు, చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు. గురువారం స్థా నిక పోలీసు ముఖ్య కార్యాల యంలో ట్రాఫిక్ సిబ్బందితో జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పీఎస్ సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మా ట్లాడుతూ పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుం డా ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందు లు లేకుండా చూడాలని తెలి యజేశారు. విధులు నిర్వర్తించే క్రమంలో బాడీ ఆన్ కెమెరాల ను ధరించి డ్రంక్ అండ్ డ్రైవ్ టె స్టులు నిర్వహించాలని సూ చించారు. ప్రస్తుత ఎండాకాలం దృష్ట్యా ట్రాఫిక్ సిబ్బంది మం డు టెండలో విధులు నిర్వర్తిస్తు న్న కారణంగా వారికి ఎండ తీ వ్రతను తట్టుకునేలా మంచి నాణ్యత తో కూడిన బ్రాండెడ్ కంటి అద్దాలను అందజేశారు. సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎండలో కళ్ళకు రక్షణగా ఈ కంటి అద్దాలు ఉ ప యోగపడతాయని తెలిపా రు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో వి ధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రతి ఒక్కరికి ఈ అద్దాలను అందజేయాలని సూచించారు. ఈ కంటి అద్దాలు అతి నీలలో హిత కిరణాల వలన జబ్బులు వచ్చి అనారోగ్యానికి గురి కా కుండా కాపాడుతాయని తెలి పారు. ఈ అద్దాలను సిబ్బంది ప్రతి ఒక్కరూ సద్వినియోగ ప రచుకోవాలని, వీటివల్ల దు మ్ము, దూళి పడి కంటికి ఎలాం టి ప్రమాదం కలగకుండా ఉం టుందని తెలిపారు. ట్రాఫిక్ సిబ్బంది ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ వి ధులను నిర్వర్తించాలని సూ చించారు. ట్రాఫిక్ విధులు ని ర్వర్తించే క్రమంలో ప్రజలు దు రుసుగా ప్రవర్తించిన ఎడల వా రిపై చట్టపరమైన చర్యలు తీ సుకోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్, ఎస్ఐ మహేందర్ రెడ్డి, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.



## వరిధాన్యం కొనుగోలు కొరకు
# పూర్తి స్థాయిలో ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి): రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 321 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. గ్రేడ్ ఎ రకం ధాన్యానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న బియ్యం

..మిగతా 2లో

## దేవుడి మరో రూపమే డాక్టర్లు

**దేవుడు జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మనిస్తారు**

**గాంధీ మెడికల్ కాలేజి గ్రాడ్యు యేషన్ డే**

**వేడుకలకు హాజరైన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్**



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 10, (ప్రజా జ్యోతి)** దేవుడి మరో రూపమే డాక్టర్లని దేవుడు జన్మనిస్తే డాక్టర్లు పున ర్జన్మనిస్తారని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కొనియాడారు. హైద రాబాద్ లో ఉన్న గాంధీ మెడి కల్ కాలేజిలో గురువారం జరిగిన క్లాస్ ఆఫ్ 2019 గ్రా డ్యుయేషన్ డే వేడుకలకు తన సోదరుడి కుమార్తె డా. మానస పట్టా పొందుతున్న సందర్భం గా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధ వ్ గ్రాడ్యుయేషన్ డే వేడుకల కు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వ లన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ

..మిగతా 2లో




## పెండింగ్ పనులన్నీ పూర్తిచేసి నార్నూరు మండలాన్ని
# ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

# వరిధాన్యం కొనుగోలు కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి...

పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ధాన్యం కొనుగోలు సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈసారి 3 లక్షల 41 వేల 795 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, స్థానిక అవసరాలు, విత్తనాలు, రైస్ మిల్లర్ల కొనుగోలు పోను పౌర సరఫరాల సంస్థ ద్వారా 3 లక్షల 31 వేల 395 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఐ.కె.పి. సంఘాల ద్వారా 194, మెప్మా ద్వారా 6 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 121 కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలులో 82 లక్షల 98 వేల 375 గోనె సంచులు అవసరం కాగా ప్రస్తుతం అవసరం మేరకు అందుబాటులో ఉన్నాయని, మిగిలినవి త్వరలో సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలో ప్యాడీ క్లీనర్లు, తూకం యంత్రాలు, హస్క్ రిమూవర్లు ఇతర పరికరాలు అందుబాటులో ఉంటాయని, రైతులు నిబంధల మేరకు తప్ప, తాలు, మట్టిగడ్డలు లేని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని తెలిపారు. కొనుగోలు చేసి రైతుల వివరాలు ట్యాబ్లలో నమోదు చేసి 48 గంటలలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండలాలలో మండల ప్రత్యేక అధికారులు, తహశిల్దార్లు, జిల్లా స్థాయిలో అధికారులకు విధులు కేటాయించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు కలిగిన అర్హులైన లబ్దిదారులకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో చౌకధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 2 లక్షల 19 వేల 106 రేషన్ కార్డులు ఉన్నాయని, 4 వేల 143 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపిణీ కొరకు కేటాయించగా ఇప్పటి వరకు 82.05 శాతంతో 3 వేల 400 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు, ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్నబియ్యం ప్రక్క దారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సన్నబియ్యంను విక్రయించడం, కొనుగోలు చేయడం చేయరాదని, రేషన్కార్డులు వారికి వచ్చిన సన్నబియ్యంను విక్రయించినట్లయితే సంబంధిత రేషన్కార్డు రద్దు చేయడమే కాకుండా తెలంగాణ ప్రజాపంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఉత్తర్వుల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ డీలర్లు తమ పరిధిలోని అర్హులైన రేషన్కార్డులకు సన్నబియ్యం పంపిణీ చేయకుండా అక్రమాలకు పాల్పడితే వారి లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలపై సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలు విక్రయించిన, వినియోగించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నకిలీ విత్తనాల రవాణాను నియంత్రించేందుకు సరిహద్దులలోని చెక్పోస్టుల వద్ద విస్తృత తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ పనులన్నీ పూర్తిచేసి నార్నూరు మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 10, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలోని మారు మూల నార్నూర్ మండలంలో ఉన్న పెండింగ్ పనులన్నీ పూర్తి చేసి ఆదర్శ మండలంగా తీర్చి దిద్దాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించా రు. గురువారం నార్నూర్ ఎం పిడిఓ కార్యాలయం లో గ్రౌండ్ వాటర్ రీచార్జ యాక్షన్ ప్లాన్ , చెక్ డ్యాం లు, ఐఎచ్ ఎచ్ఎల్ , మ్యాజిక్ సోక్ ఫిట్స్ , న్యూట్రీ గార్డెన్, నర్సరీలు, ఇందిరమ్మ ఇళ్లు , ఉపాధి హామీ సిసి రో డ్లు, కాలువలు పలు అంశాల పై జడ్పీ సీఈఓ, డి ఆర్ డి ఓ పిడి, ఆర్ డబ్లు ఎస్ ఎస్ సి, ఈఈ గ్రిడ్, ఇంట్ర, నితి ఆయోగ్, ఏఈ లు, డిఈ లు, డి డబ్లు ఓ, డి ఎల్ పిఓ, ఎంపిడిఓ, ఎం పి ఓ, తదితరులతో సమీక్షా స మావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆన్ని అంశాల పై క్లుప్తంగా చర్చించి, ప్రతీ గ్రామం లోని ఏఈ, పంచాయితి సెక్రట రి లను ప్రతీ అంశం పై ఏ ఏ దశలో ఉన్నాయి, నిర్మాణ ప నులు ఎప్పుడు పూర్తవుతా యి, గ్రౌండింగ్, తదితర వాటి పై అడిగి తెలుసుకొని జిల్లా లక్ష్యాలను త్వరగా పూర్తి చే యాలని ఆదేశించారు. నా ర్నూర్ మండలం లో ఉన్న పెం డింగ్ పనులను పూర్తి చేసి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దా లని ఆన్నారు.ముఖ్యంగా ప్రతీ ఇంటిలో టాయిలెట్స్ తప్పని సరిగా ఉండాలని, టాయిలెట్స్ ఉన్న ఇంట్లో వాడుకొనేల గ్రామ స్తులకు అవగాహన కల్పించా లని ఆదేశించారు.సీసీ రోడ్లు, డ్రెయినేజీ ల వివరాలు సమ ర్పించాలని పంచాయతీ రాజ్ ఈఈ ని ఆదేశించారు.నర్సరీ ల్లో భాగాన వనమహోత్సవం లో 2 లక్షల 15 వేలు లక్ష్యాల ను అధిగమించాలని, ఇందిర మ్మ ఇళ్ల నిర్మాణం లో భాగంగా వారం లోగా బెస్మెట్ పూర్తి చే యాలని ఆన్నారు.



## దేవుడి మరో రూపమే డాక్టర్లు

మొదటి పేజీ తరువాయి...

సందర్భంగా ఎ మ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లా డుతూ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని పట్టాలు అందుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో మంది తల్లి దండ్రులు కష్టంతో తమ పిల్ల లను ఉన్నత విద్య బోధనల కొరకు దూర ప్రాంతాలకు పం పిస్తున్నారని, పిల్లలు దాన్ని చనువుగా తీసుకొని ఉన్నత చదువులో రాణించి డాక్టర్లు కా వాలని అన్నారు. రానున్న రో జుల్లో ఎవరి గ్రామాల్లో మన గ్రా మ వాసులకు ఉచిత వైద్యం అందించాలని కోరారు. డాక్టర్ అనగా దేవుడి తర్వాత ప్రాణ దాత అని అనేక మందికి పున ర్జన్మనిచ్చే దేవుళ్ళని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రా ష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాకోక మెడికల్ కాలేజీలను ప్రారంభించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ము ఖ్యమంత్రి కేసీఆర్ హాయం లో నే వైద్యం మెరుగుపడిందని గుర్తు చేశారు.

## లక్ష్మణ చాంద ఎస్సైగా రెహమాన్ మాలిక్

**లక్ష్మణ చాంద: ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** మండల ఎస్సైగా రెహమాన్ మాలిక్ గురువారం రోజున పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన ఎస్సై సుమలత త నిర్మల్ లోని భరోసా కేంద్రానికి బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో బైంసా రూరల్ ఎస్సైగా పనిచేసిన రెహమాన్ మాలిక్ లక్ష్మణ చాంద ఎస్సైగా నేడు పదవి బాధ్యతలను తీసుకున్నారు.





## జిల్లాలో పోషణ పక్షం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ వరకు జరుగుతున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఇన్చార్జ్ జిల్లా సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి వెంకటేశ్వర్రావులతో కలిసి సి.డి.పి.ఓ.లు, సమన్వయకర్తలు, సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు 15 రోజుల పాటు అంగన్వాడి కేంద్రాలలో కొనసాగుతున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు. మహిళ గర్భం దాల్చిన రోజు నుండి బిడ్డకు 2 సంవత్సరాల వయసు వచ్చే వరకు గడిచే బిడ్డ ఎదుగుదులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పోషణ్ ట్రాకర్ యాప్ వినియోగం, పోషకాహార లోపాన్ని నివారించడం, పిల్లలలో ఊబకాయాన్ని అరికట్టేందుకు ఆరోగ్యకరమైన జీవశైలిని రూపొందించడంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గర్భిణులు ప్రతినెలా బరువు పరిశీలించుకోవాలని, సమయానుసారంగా అవసరమైన పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. పిల్లలలో మానసిక, శారీరక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పిల్లల బరువు, ఎత్తు, చుట్టుకొలతలు పరిశీలించి ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి సకాలంలో పౌష్టిక ఆహారం, మందులు అందించి సాధారణ స్థితికి తీసుకురావాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్ కొరకు సంబంధిత కేంద్రం అంగన్వాడీ టీచర్ గుర్తింపు కార్డు అందించాలని తెలిపారు. ప్రాజెక్టు అధికారులు, సూపర్ వైజర్లు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అంగన్వాడీల ద్వారా మహిళలు, పిల్లల సంక్షేమానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ.లు విజయలక్ష్మి, రేష్మ, మనోరమ, జిల్లా సమన్వయకర్త రజిత, ప్రాజెక్టు సహాయకురాలు శ్యామల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు విస్తృత ప్రచారం నిర్వహించాలి

### జూమ్ మీటింగ్ ద్వారా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### జూమ్ మీటింగ్ లో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి విస్తృత ప్రచారం ని ర్వహించాలని, ప్రతి పక్ష పార్టీ లు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని తెలంగాణ రా ష్ట్ర నీటి పారుదల, పౌర సరఫ రాల శాఖ మంత్రి ఉత్తమ్ కు మార్ రెడ్డి స్పష్టం చేశారు.సన్న బియ్యం, రబీ పంట కోతలు పూర్తయిన సందర్భంగా నీటి పారుదల - పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి గురువారం సాయంత్రం నిర్వహించిన జూమ్ మీటింగ్ లో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు ప టేల్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్ర భుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పథకం వి జయవంతంగా పూర్తి అయింద ని అన్నారు. రబీ పంట కోతలు పూర్తయిన సందర్భంగా కొను గోలు కేంద్రాలను ఏర్పాటు చే యడం జరిగిందని, ఇప్పటికే కలెక్టర్ లకు ఆదేశాలు జారీ చే సినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పె ట్టిన పథకాలను ప్రజల్లోకి తీసు కెళ్ళి విస్తృతంగా ప్రచారం ని ర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కా ర్పొరేషన్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం

**బోథ్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తమ పాఠశాలలో చదివే తాల్ సింగ్ అనే విద్యార్థి కుటుంబానికి గురువారం ఆర్థిక సహాయం అందించి పెద్ద మనసు చాటుకున్నారు. ఈ సందర్భంగా ఒకసారి వివరాలు లోకి వెళ్తే మండలంలోని రాంనగర్ గ్రామానికి చెందిన అజిడే గంభీర్ అనే వ్యక్తి ఇల్లు ఇటీవల పూర్తిగా అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. ముఖ్యంగా బాధిత కుటుంబానికి చెందిన విద్యార్థి విజ్ఞాన్ పాఠశాలల్లో చదువుతున్నారు. దీంతో పాఠశాల యాజమాన్యం తమ స్కూల్ కు చెందిన విద్యార్థి కుటుంబానికి ఆపద విషయం తెలుసుకొని చెలించి కొంత ఆర్థిక చేయూతను అందించి విద్యార్థి కుటుంబానికి మేమున్నామనే బాధ్యతతో భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శైలజ రెడ్డి, కరస్పాండెంట్ బద్దం పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు: జిల్లా కలెక్టర్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి): వేసవిలో జిల్లాలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చున్నంబట్టివాడ, నస్పూర్లోని 23వ వార్డు, శ్రీరాంపూర్, ఆర్కె-6, శ్రీరాంపూర్ బస్టాండ్, సీతారాంపల్లి ప్రాంతాలలో కొనసాగుతున్న అమృత్ 2.0 నిర్మాణ పనులను మంచిర్యాల నగర పాలక సంస్థ కమీషనర్ శివాజీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో జిల్లాలోని ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా కార్యచరణ ప్రకారంగా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతి ఇంటికి శుద్ధజలం అందించడం జరుగుతుందని, మిషన్ భగీరథ పథకం అందుబాటులో లేని ప్రాంతాలలో నీటి ట్యాంకర్లు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మోటార్లు, నీటి ట్యాంకుల మరమ్మత్తులు, పైప్లైన్ లీకేజీ సమస్యలపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి తక్షణమే పరిష్కరించి నీటి సరఫరాను పునఃరుద్ధరించాలని తెలిపారు. అమృత్ 2.0లో భాగంగా నీటి ట్యాంక్లు, మోటార్లు, పైప్లైన్ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంజూరైన సి.సి. రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్ లో గల మహాప్రస్థానంను సందర్శించి సౌకర్యాలు, కొనసాగుతున్న పనులను పరిశీలించారు. పనులను తక్షణమే పూర్తి చేసి, మహాప్రస్థానానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నీరు, విద్యుత్, ఇతర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతిలోగా విగ్రహ ఏర్పాటుకు చర్యలు: జిల్లా కలెక్టర్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి): ఈ నెల 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసే దిశగా అధికారులు చర్యలు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో కొనసాగుతున్న డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులను మున్సిపల్ కార్పొరేషన్ డి.ఈ. మధుకర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ నెల 14వ తేదీన డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈలోగా విగ్రహ ఏర్పాటు కొరకు చర్యలు తీసుకోవాలని, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చలో బస్తీ బాట బూత్ స్థాయిలో
# బీజేపీ పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి





బెల్లంపల్లి, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి) బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి బూత్ అధ్యక్షులు ఎర్రోజు శ్రీనివాస్ కునిరాజుల అరవింద్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు బస్తి బాట పట్టారు. పట్టణంలోని హనుమాన్ దేవాలయమును సందర్శించి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా దేవాలయ ప్రాంగణంలో శుభ్రం చేసిన అనంతరం హనుమాన్ మాల వేసుకున్న స్వాములకు అల్పాహారం చేసేందు పండ్లును స్వాములకు ఇవ్వడం జరిగింది. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి అంగన్వాడి బృందాన్ని, పిల్లలకి కొన్ని విషయాలు తెలియజేశారు, రేషన్ షాపుల వద్దకు వచ్చినటువంటి ప్రజలకు మోడీ ప్రభుత్వం గురించి రేషన్ లో రాష్ట్రస్థాయి దేశస్థాయి గురించి కొత్త విషయాలను దార కళ్యాణి తెలియపరిచారు. ఈ బస్తీ చలో అభియాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి అధికార ప్రతినిధి చిలుమల శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అట్టడుగు వర్గాల పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. బిజెపి పార్టీ ఆవిర్భవించి 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు, శ్రావణ్ పట్టణ ఉపాధ్యక్షులు ఉప్పులేటి స్రవంతి, పట్టణ కార్యదర్శి సల్లం సుమలత, అరుణ్ తోటపల్లి, ఓం సాయి గౌస్ షేక్ బాబా, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.



## గీత కార్మికుల సంక్షేమం దిశగా ప్రభుత్వం రక్షణ చర్యలు

### కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి): గీత కార్మికుల సంక్షేమం దిశగా ప్రభుత్వం రక్షణ చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం నాయక్ తో కలిసి కాటమయ్య రక్ష కిట్లపై శిక్షణ పూర్తి చేసుకొని అర్హత సాధించిన నైపుణ్యత గల గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా కాటమయ్య రక్ష కిట్లపై శిక్షణ అందించి అర్హత సాధించిన వారికి రక్షణ కిట్లను అందించడం జరిగిందని తెలిపారు. కాటమయ్య రక్షణ కిట్ల వినియోగంతో 80శాతం ప్రమాదాలను నివారించవచ్చని, గీత కార్మికులు రక్షణ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ సిబ్బంది, గీత కార్మికులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో తనిఖీలు

బెల్లంపల్లి, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి) ప్రజా పాలన లో నూతన రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులను గురువారం తాండూర్ మండలంలోని అచలాపూర్ గ్రామంలో ఇంటింటా తిరుగుతూ క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన తాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ మరియు ఎంపీడీవో శ్రీనివాస్ మండల గ్రామ పంచాయతీ అధికారి, మండల గిర్దవర్ ఎజాదుద్దీన్ పాల్గొనడం జరిగినది.



# ట్రాన్స్ పోర్ట్ ఏజెన్సీలపై వ్యవసాయ శాఖ అధికారుల తనిఖీలు



**కాగజ్ నగర్ రూరల్: ఏప్రిల్10(ప్రజాజ్యోతి)** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ట్రాన్స్ పోర్ట్ ఏజెన్సీలు గోడౌన్లను అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారి మనోహర్ పట్టణ సీఐ పీ రాజేంద్రప్రసాద్ ఏవో రామకృష్ణ తనిఖీలు చేశారు. చాలావరకు నకిలీ విత్తనాలు ట్రాన్స్ పోర్ట్ లో సరఫరా చేస్తున్నారు నిన్నటి రోజున విజయవాడ నుంచి 45 కేజీల నకిలీ పత్తి విత్తనాలను పట్టణానికి చెందిన ట్రాన్స్ పోర్ట్ ఏజెన్సీలో పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి విత్తనాల బస్తాను స్వాధీనపరచుకొని పట్టణ పోలీస్ స్టేషన్ కుతరలించడం జరిగింది. దళారులు నకిలీ విత్తనాల సరఫరా కోసం వివిధ మార్గాలు ఎంచుకున్నప్పటికీ ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగం దాడులు నిర్వహిస్తూ నకిలీ విత్తనాలు సరఫరాకు అడ్డు కట్ట వేస్తున్నారు రైతులను మోసం చేసే నకిలీ విత్తనాలు అంట గట్టాలని చూస్తే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం విత్తన డీలర్లకు సమావేశం నిర్వహించి ఈ ఖరీఫ్ సీజన్ 2025-2026 సంబంధించిన విషయాల పైన సూచనలు సలహాలు ఇవ్వడం ఎవరు కూడా అనుమతులు లేని నకిలీ విత్తనాలు రైతులకు అంటకట్టి ఇబ్బందులకు గురి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విత్తన డీలర్లకు హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణకై జైనూర్‌లో కార్డెన్ సర్చ్

### జైనూర్ సిఐ రమేష్

**జైనూర్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాస్ రావు ఐ.పి.ఎస్, జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ శ్రీ ప్రభాకర రావు , ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పి శ్రీ చిత్త రంజన్ ఐ.పి.ఎస్ , గార్ల అదేశాల మేరకు జైనూర్ మండలం లోని గౌరీ గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు జైనూర్ సీఐ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ.. జైనూర్ మండలం లోని గౌరీ గ్రామంలో తనిఖీలు చేపట్టగా, సరైన ధ్రువపత్రాలు లేని 20 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా తనిఖీలు నిర్వహించి, నేరాల నియంత్రణకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు త్రాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామాల్లో ఏ సమస్య వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు, లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. కార్డన్ అండ్ సెర్చ్ అనంతరం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది . కార్డెన్ సెర్చ్ లో జైనూర్ సీఐ రమేష్, ఎస్సైలు జి.రవికుమార్, రామకృష్ణ,జే.ఉల్లాస్ , బోజ్జిరావు, ఆర్.ఎస్.ఐ మల్లేష్ లతో పాటు 30 మంది స్పెషల్ పార్టీ సిబ్బంది, 21 మంది సివిల్ పోలీస్ సిబ్బంది మరియు 08 మహిళా పోలీస్ సిబ్బంది తనిఖీలు చేశామన్నారు.



## ప్రజల సొమ్మును ప్రధాని మోదీ కార్పొరేట్లకు దోచిపెడుతున్నరు: ఆత్రం సుగుణక్క

**జైనూర్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండల కేంద్రంలోని దేశప్రజల సొమ్మును ప్రధాని మోదీ కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క ఆరోపించారు.గురువారం లింగాపూర్ మండలం కొత్తపల్లి, పిట్లనాయక్ తాండాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకేందర్ జాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమానికి సుగుణక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మహాత్మాగాంధీ, అంబేద్కర్ ఫొటోలు, రాజ్యాంగం పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ప్రజలకు రాజ్యాంగం విలువను తెలుపుతూ గ్రామాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అంటే ప్రధాని మోదీకి ఏమాత్రం విలువ లేదని, అందుకే పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను కించపర్చే విధంగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మాట్లాడారని మండిపడ్డారు. భారత రాజ్యాంగం అంటే బీజేపీ దృష్టిలో పుస్తకం మాత్రమేనని, కానీ తమ దృష్టిలో రాజ్యాంగం అంటే పవిత్ర గ్రంథం అని పేర్కొన్నారు.దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసమే 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆడే ఆత్మరామ్,మండల కోఆర్డినేటర్ ఆత్రం శంకర్,పూర్క మనీష్,సలీమ్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు సునీల్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## సాగు నీరు అందించేలా ఎమ్మెల్యే దృష్టి సారించాలి

### కలగూర రాజ్ కుమార్, బీఆర్ఎస్ భీమారం మండలాధ్యక్షుడు

**ప్రజాజ్యోతి ఏప్రిల్ 10(చెన్నూర్)** భీమారం మండల కేంద్ర లో గల గొల్ల వాగు ప్రాజెక్ట్ అధికారుల నిర్లక్ష్యంతో నీటి మట్టం అట్టడుగుకు చేరిందని, గత 2నెలలు వృధాగా నీరు వదలడం వలన నేడు పంటలకు కష్ట కాలంగా మారిందని బీఆర్ఎస్ పార్టీ భీమారం మండలాధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్ అన్నారు. రైతులు వ్యవసాయ భూములకు వెళ్లకుండా అధికారులు ట్రెంచ్ వేశారని, దీని వలన రైతులకు వెళ్ళడానికి సరి అయిన బాట లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉందని, స్థానిక నాయకులు గాని అధికారులు గాని ఎమ్మెల్యే %శ్రీ% పట్టించుకోకపోవడం బాధాకరమాని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చెన్నూరు ఎత్తిపోతల పథకం కోసం ప్రభుత్వం నుండి నిధులు కేటాయించి భూమి పూజ చేసినప్పటికీ మరి ఇప్పుడున్న ఎమ్మెల్యే వివేక్ పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇప్పటికైనా కక్ష సాధింపు చర్యలు అసూయా ఇట్టి పథకాన్ని నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేసి చెన్నూర్ నియోజకవర్గం ప్రజలకు సాగు త్రాగు నీరు అందించాలని రాజ్ కుమార్ ఎమ్మెల్యే వివేక్ కు విజ్ఞప్తి చేశారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 10( ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పట్టణ అధ్యక్షులు ఠాకూర్ ధన్ సింగ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులతో కలిసి రవీంద్ర ఖని రైల్వే స్టేషన్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, పెద్దపల్లి పురుషోత్తం రెడ్డి, డివి దీక్షితులు పాల్గొన్నారు. అనంతరం దుర్గం అశోక్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందని, భారతీయ జనతా పార్టీ దేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ అని అన్నారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గడ్డం సంపత్, కళాధర్ రెడ్డి, సంతోష్, రామ్ నాయక్, ఎల్లేష్, శెట్టి రమేష్, లక్ష్మణ్, కేదారి, మేకల మల్లేష్, మహిళా నాయకురాలు తోట పద్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర పర్యటనలో పొలిటికల్ సైన్స్ విద్యార్థులు






### ఫీల్డ్ ట్రిప్ నిర్వహించిన కూనురాజుల సమ్మక్క

### హర్షం వ్యక్తం చేసిన ఎమ్మార్వో జోష్న

**బెల్లంపల్లి, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న పొలిటికల్ సైన్స్ విద్యార్థులకు కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలు సమ్మక్క బెల్లంపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో ఫీల్డ్ ట్రిప్ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఎమ్మార్వో ని పౌరుల యొక్క హక్కులు విధుల కొరకు మరియు చట్టాలు ఎన్నికల నిర్వహణ కొరకు వివిధ సందేహాలను ఎమ్మార్వో ని అడిగి సమాధానాలు నేర్చుకోవడం జరిగింది ఈ యొక్క ఫీల్డ్ ట్రిప్ నిర్వహించడం వల్ల విద్యార్థులు తమ యొక్క జ్ఞానాన్ని ఆచరణలో ఎక్కువ అవగాహన చేసుకోవడం జరిగిందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలు కూనురాజుల సమ్మక్క అల్లం తిరుపతి విద్యార్థిని విద్యార్థులు ఎమ్మార్వో జోష్న , డిప్యూటీ తాసిల్దార్ కల్పన రెవెన్యూ నాయబ్ తాసిల్దార్ అధికారులు ఎన్నికల అధికారులు పాల్గొన్నారు అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.

# పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి ఆర్థిక భరోసా అందించిన రెహమాన్ ఫౌండేషన్



**జైనూర్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండల కేంద్రంలోని పేదింటి ఆడబిడ్డలకు షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ, రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్‌పెద్దన్నగా వ్యవహారిస్తున్నారని రెహమాన్ ఫౌండేషన్ లింగాపూర్ మండల ఇంచార్జి జాటోత్ దవిత్ కుమార్ అన్నారు. కొమురం భీం జిల్లా లింగాపూర్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద రైతు ఆడే పంచఫులా బాయి సీతారాం దంపతుల కుటుంబ ఆర్థిక పరిస్థితిని రెహమాన్ ఫౌండేషన్ ఇంచార్జి జాటోత్ దవిత్ కుమార్ గారు చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ గారికీ వివరించి, కూతురు ఆడే భూలిబాయి వివాహానికి ఆర్థిక సహాయం చేయాలని కోరారు. నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి అండగా ఉండాలనే ఉద్దేశంతో డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ తన రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ వంతుగా రూ.10500/- వేల రూపాయలు విలువైన నిత్యావసర సరుకులను గురువారం అమ్మాయి తల్లిదండ్రులు ఆడే పంచఫులా బాయి సీతారాం గారికీ అందజేశారు. పేద కుటుంబానికి అండగా నిలిచిన డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ గారికీ ఆడబిడ్డ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లింగాపూర్ మండల ఇంచార్జి జాటోత్ దవిత్ కుమార్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ, రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ పెద్దన్నగా వ్యవహరిస్తూ, తనవంతుగా ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. సామాజిక సేవలో భాగంగా రెహమాన్ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలను ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పవార్ ఘమా బాయి, జాధవ్ కౌసల్యా బాయి, డాక్టర్ రాజ శేఖర్, జాధవ్ శ్రీనివాస్, చవాన్ విశాల్, రాథోడ్ సచిన్, జాధవ్ సుశీల్, జాధవ్ మారుతీ, జాధవ్ అజేష్, జాధవ్ కైలాష్, రాథోడ్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# గ్యాస్ ధర పెంపుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణుల నిరసన

## కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్,పెట్రోల్,గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి: ఆత్రం సుగుణక్క



**జైనూర్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క డిమాండ్ చేశారు. గురువారం లింగపూర్ మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో కాళీ సిలిండర్ పెట్టి కాంగ్రెస్ నాయకులు, మహిళలతో కలిసి సుగుణక్క నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ సామాన్య ప్రజలు ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం సిలిండర్, పెట్రోలు ధరలను పెంచి భారం మోపడం సరైంది కాదన్నారు. సామాన్య ప్రజల నడ్డి విరిచేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఓవైపు క్రూడాయిల్ ధరలు తగ్గుతూ ఉంటే మన దగ్గర మాత్రం ధరలు పెంచడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం గ్యాస్ వ్యాపారులకు అధిక లాభాలు తెచ్చిపెట్టేందుకే పేద, మధ్య తరగతి ప్రజలపై కేంద్రం భారం మోసిందని ఆరోపించారు. పేదల నడ్డివిరచడమే లక్ష్యంగా నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నారని ఆక్షేపించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించి సామాన్య ప్రజలకు ఊరట కల్పించాలని, లేదంటే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆడే ఆత్మరామ్, మండల కోఆర్డినేటర్ ఆత్రం శంకర్, పూర్క మనీష్, సలీమ్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు సునీల్ జాదవ్, మహిళలు నందబాయి, మంగళ బాయి, దీపాబాయి, పూల బాయి, ప్రమీల, కృష్ణమ్మా బాయి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత





**జైనూర్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ జిల్లా లింగపూర్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యం తో మరణించిన హెడ్ కానిస్టేబుల్ రాథోడ్ గణేష్ నాయక్ (1990 బ్యాచ్ ) కుటుంబానికి పోలీస్ శాఖ చేయూత అందించింది. జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు గారి ఆదేశాల మేరకు గణేష్ నాయక్ కుటుంబ సభ్యులకు పెద్దకర్మ ఖర్చుల నిమిత్తం 30,000 రూపాయలు జిల్లా పోలీస్ శాఖ తరపు నుండి జైనూర్ సిఐ రమేష్, జిల్లా పోలీస్ సంఘం ప్రెసిడెంట్ విజయ శంకర్ రెడ్డి అందించారు. జిల్లా ఎస్పీ గారు గణేష్ నాయక్ కుటుంబ సభ్యులతో చరవాణి ద్వారా మాట్లాడి, వారికి చేయూత అందిస్తామని, ప్రభుత్వం నుండి అందవలసిన బెనిఫిట్స్ త్వరగా అందేలా చూస్తామని తెలిపారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా పోలీసు శాఖ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.



# ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి)** తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జంపాడు అనే వ్యక్తి గురువారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందడం జరిగిందని తాను శనివారం బుధవారం సంతలతో పాటు ఐబి కేంద్రంలో భిక్షటన చేస్తూ జీవనోపాధి పొందేవాడని ఇతనికి సంబంధించిన రక్తసంబంధికులు బంధువులు ఎవరైనా ఉంటే తాండూర్ పోలీస్ స్టేషన్లో సమాచారం అందించగలరని మృతి చెందిన వ్యక్తి శవం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచి ఉందని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు వివరాలు తెలిసినవారు 8712656575 నంబర్ కు తెలియజేయాలని కోరారు.



# స్వచ్ఛంద సంస్థలో పలువురు నియామకం

**మందమర్రి, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణం లోని ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీలో పలువురికి నూతన బాధ్యతలు కేటాయించినట్లు సొసైటీ వ్యవస్థాపకులు షేక్ అజీమోద్దిన్ గురువారం ప్రకటన ద్వారా తెలిపారు. సొసైటీ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన నంది పాట రాజును నియమించడం జరిగిందని పేర్కొన్నారు. అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని రాజుకు అందజేసినట్లు తెలుపుతూ సేవే లక్ష్యం సేవే మార్గంగా సొసైటీ సభ్యులు ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, అబిద్, జావిద్, చరణ్, చింటూ, కవి రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# నాసిరకం నాణ్యత లోపంతో ప్రభుత్వ భవన నిర్మాణాలు

**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** ప్రభుత్వం ప్రజా అవసరాల నిమిత్తం ప్రభుత్వ భవనాలను ప్రజల ద్వారా వివిధ శాఖల నుండి సేకరించిన ప్రజాధనాన్ని తిరిగి ప్రజల సేవార్థి కోసంజిల్లాలో భవనాలు నిర్మాణం కోసం ప్రభుత్వ నిధులు మంజూరు చేయగా ఇట్టి నిధులను ఇందుకు సంబంధిత అధికారుల తీరు నాణ్యత లోపంతో పలు అధికారులు పర్సంటేజీలు తీసుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు సదరు కాంట్రాక్టర్ల వద్ద తమ తమ పర్సంటేజీలు తీసుకొని పనులను పనుల్లో నాణ్యతను చూడకుండా తమ అధికారాన్ని అమ్ముకుంటున్నాధికారులపై ప్రభుత్వం తక్షణమే చట్టపర చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందంటున్న స్థానిక ప్రజానికం ఏ చిన్న ప్రభుత్వ పనిలోనైనా పని నాణ్యత ప్రమాణాలను పాటించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది



# ఆదర్శప్రాయం దుర్గం క్రాంతి

**మందమర్రి , ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** మందమర్రి ఇటీవల వెలువడిన గ్రూప్ వన్ ఫలితాల్లో ర్యాంక్ సాధించి ఆదర్శంగా నిలిచారు పట్టణానికి చెందిన దుర్గం క్రాంతి. పిల్లల భవిష్యత్ తీర్చిదిద్దడంలో తల్లితండ్రుల త్యాగం మరువలేనిది అని ఫ్రెండ్స్ సేవింగ్ సొసైటీ సంఘం ఆధ్వర్యంలో గురువారం దుర్గం క్రాంతి అలాగే క్రాంతి తల్లిదండ్రులు దుర్గం రమేష్ సుజాత దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ క్రాంతి పథోవ తరగతిలో మంచి మార్కులు సాధించడం అనంతరం తిరుపతిలో మైనింగ్ డిప్లమా పూర్తి చేసి సింగరేణిలో ఉద్యోగం సాధించి బీటెక్, డిగ్రీ పూర్తి చేసి గ్రూప్ వన్ లో ర్యాంక్ సాధించారని అన్నారు. యువత విద్యార్థులు క్రాంతిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శనిగారపు కుమార్, దుర్గం స్వామి, కాదాస్ రవీందర్, కొల రాజేష్, దుర్గం రవి, శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం అందించాలి

## జిల్లా కలెక్టర్





**నార్నూర్ ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి)** వెయ్యి రోజుల పోషణ్ అభియాన్ పోషణ పక్షం 2025 లో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న కార్యక్రమం లో గురువారం నార్నూర్ మండలం నడ్డం గూడా గ్రామం మినీ అంగన్వాడి కేంద్రం లో ఏర్పాటు చేసిన పోషణ పక్షం లో రక్తహీనత, హ్యాండ్ వాష్ టాపిక్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. అంతకుముందు పోషణ పక్షం కార్యక్రమంను జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజరిష మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సంపూర్ణ పోషకాహారం అందించే దిశగా పోషణ పక్షం 2025 పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని ఏప్రిల్ 08నుంచి 22 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడి చిన్నారులు భోజనం చేసే సమయంలో చేతులు ఎలా శుభ్రం చేసుకోవాలో అవగాహన కల్పించారు. అలాగే రక్తహీనతతో బాధపడకుండా సరైన తీసుకోవాలని, అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే బాలమృతం, పౌష్టికాహారం , మధ్యహ్నం భోజనం తో పాటు కోడిగుడ్డును ఐరన్ ఫోలిక్ మాత్రలను తప్పనిసరిగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు , విద్యార్థులు తీసుకోవాలని , రక్తహీనత నుండి బయటపడాలని అన్నారు. నార్మల్ డెలివరీ అయ్యేలాగా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరగాలని అన్నారు. పోషణ్ సాంకేతికత సంప్రదాయాల సమ్మేళనంతో పిల్లలు మహిళలకు ఆరోగ్యకరమైన, పోషకాహారాన్ని అందించే లక్ష్యంతో పోషణ లోపం ఏ ఊరిలో కనిపించకుండా చేసి, సరైన పోషణతో ఆరోగ్య తెలంగాణ గా తీర్చిదిద్దేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. అంగన్ వాడి, సూపర్ వైజర్లు ప్రతి ఇంటింటికి తిరిగి సామ్-మామ్ పిల్లలను గుర్తించి వారికి మెరుగైన చికిత్స అందేలా చూడడంతో పాటు తల్లిపాల, న్యూట్రిషన్ ఫుడ్‌పై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాను అనీమియా ముక్త్ గా తీర్చిదిద్దేలా ప్రతి జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలో అనిమియా పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించేలా యోగా, వ్యాయామం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఏప్రిల్ 14 న నిర్వహించే %ఎనూచీణ% ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంల ఐసిడిఎస్ పిడి మిల్కా మండల ప్రత్యేక అధికారి గంగాధర్ తాసిల్దార్ రాజలింగం ఎంపీడీవో జవహర్లాల్ ఎంపీ ఓ సాయి ప్రసాద్ తదితరులు ఉన్నారు

## భారతీయ జనతా పార్టీ పట్టణ క్రియాశీల సభ్యుల సమావేశం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యుల సమావేశం నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు పులగంతిరుపతి విచ్చేశారు. వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ మన భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం సంతోషం అన్నారు అలాగే నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులను తెలియజేశారు. ఒక్క భారతీయ జనతా పార్టీతోనే అసాధ్యం కూడా సుసాధ్యం అవుతుందని అన్నారు. అదే విధంగా రాబోయే రోజుల్లో స్తానిక సంస్థల ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి స్తానిక సమస్యల పై కార్యక్రమాలు చేస్తూ ప్రతీ నాయకుడూ కార్యకర్త కృషి చెయ్యాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడి రమేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రవణ్ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల ఎస్సీ మోర్చా కార్యదర్శి కోడి సురేష్ సీనియర్ నాయకులు వడ్నాల స్వామి జిదుల రాములు రాధా ఏల్పుల రాజయ్య గంపల చంద్రమౌళి పట్టణ కార్యదర్శి సల్లం సుమలత బూత్ నాయకులు గర్రెపల్లి రాకేష్ చింతకింది లావణ్య ఎర్రోజు శ్రీనివాస్ తోటపల్లి ఓం సాయి గౌస్ షేక్ బాబా పుల్లూరి రాము సోమటెంకి వెంకటేష్ గుడిసెల రాజశేఖర్ జంగంపల్లి సాగర్ కార్యకర్తలు, నాయకులు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.




## ఫారెస్ట్ ప్లాంటేషన్ దగ్ధం కాలి బూడిదైన 20 వేలకు పైగా మొక్కలు

**కడెం, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** కడెం మండలం లోని ఉడుం పూర్ అటవీ రేంజ్ పరిదిలో ఏ ర్పాటు చేసిన ప్లాంటేషన్ ప్ర మాద వశాత్తు అగ్నికి అహు తైన ఘటన ఆలస్యంగా వెలు గులోకి వచ్చింది.సుమారుగా 20 వేల నుండి 30 వేల పై చీ లుకు మొక్కలు ఈ ప్రమాదంలో దగ్ధమయ్యాయి. ఈ సంఘ టనపై స్థానిక అటవీ అధికారు లు సమాధానం ఇవ్వకుండా దాటవేశారు. రెండు రోజుల క్రి తమే ఇక్కడి ప్లాంటేషన్ అగ్ని ప్రమాదానికి గురైనట్లు కూడా చెబుతున్నారు. ఈ గ్రామం అ త్యంత మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న కారణంగా ప్రమాద ఘటన సమాచారం ఆలస్యంగా తెలిసింది.ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆలయాల నిర్మాణానికి ప్రభుత్వ ఆమోదం

### ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 10, (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముధోల్ అసెంబ్లీ నియోజక వర్గంలో పలు ఆలయాల ని ర్మాణానికి ప్రభుత్వం ఆమోదం లభించినట్టు ముధోల్ ఎమ్మె ల్యే రామారావు పటేల్ తెలిపా రు. నియోజకవర్గంలో రూ 37లక్షల, 88,వేల, 402 రూ పాయల నిధులతో చేపట్టను న్నమూడు ఆలయాల నిర్మా ణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలిపారు. తానూరు మండలంలోని సింగ న్ గావ్ గ్రామంలో మహాలక్ష్మి మందిర నిర్మాణానికి 20 లక్షల 19వేల 886 నిధులు,తానూర్ మండల కేంద్రంలో ధ్రుపతి మా త ఆలయ నిర్మాణానికి రూ 8 లక్షల 84 వేల 300 రూపాయ లు, బాసరలో బీరప్ప మందిర నిర్మాణానికి 8 లక్షల, 84 వేల 214 రూపాయల నిధులు మం జూరైనట్లు చెప్పారు. ప్రభుత్వం అప్రూవల్ చేసినందుకు ము ఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, దేవా దాయ శాఖ మంత్రి కొండా సురే ఖాకు, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు ధన్యవాదాలు చె ప్పారు.



## సన్న బియ్యం రుచి చూసిన రెవిన్యూ అధికారులు

### తెల్ల కార్డు లబ్ధిదారి గృహంలో సన్న బియ్యంతో వండిన అన్నము రుచి చూస్తున్న అధికారులు

**బజార్ హత్నూర్, ప్రజా జ్యోతి ఏప్రిల్ 10** రాష్ట్రము లో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పథకం లో భాగంగా గురువారం రోజుమండల కేంద్రం లోని గాంధీ నగర్ లో కైలాష్ అనే తెల్ల కార్డు ఉన్న లబ్ధిదారుని ఇంట్లోమండలరెవిన్యూఅధికారులు భోజనం చేశారు.తెల్ల కార్డుల లబ్ధిదారుల ఇంటికి వెళ్లి సన్నబియ్యం తో వండిన అన్నం రుచి చూసే కార్యక్రమం లో భాగంగా సన్న బియ్యం ఎలా ఉన్నవని లబ్ధి దారులను అడిగి వారి అభిప్రాయం తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దారు. శ్యాంసుందర్, ఎన్ఫోర్స్ మెంట్ నాయబ్ తహసీల్దార్ రామారావు, నయాబ్ తహసీల్దార్ హీరా లాల్, శ్రీనివాస్ ఏ పి ఓ,ఎం ఆర్ ఐ నూర్సింగ్, సీనియర్ అసిస్టెంట్ విద్యా సాగర్ రెడ్డి, ఎస్ బి నాగేశ్వర్ రావులు పాల్గొన్నారు.

## మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి: డివైఎఫ్ఐ

**వాంకిడి, ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి)** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మహనీయుల మాసం అయిన ఏప్రిల్ నెలలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి దుర్గం దిన్కర్ గృహ ప్రవేశం చెయ్యడం గొప్ప విషయమని ఈ సందర్భంగా ఆ మహనీయులను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ఎన్నో ప్రజా పోరాటాలు చేసి బహుజనుల అభ్యున్నతికి పాటుపడాలని భారత ప్రజాతంత్ర జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ అన్నారు... కార్యక్రమంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ( డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు గెడం టీకానందు, జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్, శ్రీకాంత్, శ్రావణి, జాడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

